మరిన్ని వార్తలు ntnews.com లో చూడగలరు

కానిస్టేబుల్ ఫలితాలపై సుప్రీంకోర్టుకు?

- కమిటీల పేరుతో కాలయాపనపై టీఎస్ఎల్పీఆర్బీ అసంతృప్తి
- నిపుణుల కమిటీలోనూ ఏకాభిప్రాయం రాకపోతే ఎలా?
- ప్రతిదానికీ కమిటీలంటే పరీక్షలు నిర్వహించలేమనే యోచన

హైదరాబాద్, జనవరి 5 (నమస్తే తెలంగాణ): కానిస్టేబుల్ తుది ఫలితాల విడుదలపై హైకోర్టు ఇచ్చిన తీర్పుపై తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (టీఎస్ఎస్పీఆర్బీ) అసంతృప్తితో ఉన్నది. ప్రతి అంశానికీ కమిటీలు వేసుకుంటూ పోతే.. భవిష్యత్‌లో పోటీ పరీక్షలు నిర్వహించలేమని తెలిసింది. ఈ క్రమంలో రేపో మాపో సుప్రీంకోర్టు మెట్లు ఎక్కేందుకు సిద్ధమైనట్టు సమాచారం. ప్రశ్నాపత్రంలో దొర్లిన తప్పులపై సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సవరిస్తూ నిపుణుల కమిటీ వేయాలన్న డివిజన్ బెంచ్ తీర్పుపై కూడా టీఎస్ఎస్పీఆర్బీ అసంతృప్తితో ఉన్నట్టు ఓ ఉన్నతాధికారి వెల్లడించారు. ఇప్పటికే ఫలితాల విడుదల ఆలస్యమవడంతో ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు నిరాశకు లోనవుతున్నారని, మళ్లీ కమిటీ పేరుతో 4 వారాల గడువు కోరడంతో మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉన్నదని బోర్డు భావిస్తున్నది. నిపుణుల కమిటీ చేసే సూచనలకు పిటిషనర్లు, పోలీసు ఉద్యోగ నియామకమండలి కట్టుబడి ఉండాలని షరతు విధించడంతో సమస్య మళ్లీ మొదటికి వచ్చినట్టు బోర్డు అధికారులు భావిస్తున్నారు.

ప్రతిదానికీ కమిటీలంటే ఎలా?

ప్రశ్నాపత్రంలో దొర్లిన తప్పులపై టీఎస్ఎస్పీఆర్బీ ఉన్నతాధికారులు, న్యాయవాదులు ఇప్పటికే పలుమార్లు సింగిల్ బెంచ్‌కు, డివిజన్ బెంచ్‌కు విన్నవించినప్పటికీ హైకోర్టు నిపుణుల కమిటీకే మొగ్గు చూపింది. దీంతో ప్రతిదానికీ కమిటీలు వేసుకుంటూ పోతే ఇక భవిష్యత్‌లో పరీక్షలు నిర్వహించడం ఎలా? అని బోర్డు అధికారులు తలలు పట్టుకుంటున్నారు. గతంలో కూడా పార్ట్-1 పరీక్షలో 7 ప్రశ్నలకు ఇచ్చిన ఆప్షన్లలో ఒకటి కంటే ఎక్కువ సరైన సమాధానాలు ఉన్నాయి. అయితే, బోర్డు మాత్రం తాము నిర్ధారించుకున్న జవాబుల ప్రకారం మార్కులు వేసి తుది ఫలితాలు వెల్లడించింది. దీనిపై కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. వారి పిటిషన్లను పరిశీలించిన హైకోర్టు.. బహుళ జవాబులున్న ప్రశ్నలకు అదనపు మార్కులు ఇవ్వాలని తీర్పు చెప్పింది. మరికొందరిని దేహదారుఢ్య పరీక్షలకు ఎంపికచేశారు. ఈ నోటిఫికేషన్‌లో ఇప్పటికే నాలుగైదుసార్లు అభ్యర్థులు హైకోర్టుకు వెళ్లారు. ఇప్పుడు న్యాయనిపుణుల సలహా తీసుకుని సుప్రీంకోర్టును వెళ్లాలనేది బోర్డు నిర్ణయం.

చేనేత పథకాలు కొనసాగించండి

- 5 శాతం జీఎస్టీ పరిహారం చెల్లించండి
- రాహుల్‌గాంధీ ఇచ్చిన మాట నిలుపుకోండి
- రాష్ట్ర ప్రభుత్వానికి పద్మశాలి సంఘం విజ్ఞప్తి
- జీరో జీఎస్టీ ద్వితీయ వార్షికోత్సవంలో ఏకగ్రీవ తీర్మానం

సదస్సులో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే అనిల్

హైదరాబాద్, జనవరి 5 (నమస్తే తెలంగాణ): చేనేత రంగం, కార్మికుల అభ్యున్నతికి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలన్నింటినీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా యథావిధిగా కొనసాగించాలని, 5% జీఎస్టీ పరిహారం చెల్లించాలని అఖిలభారత పద్మశాలి సంఘం చేనేత విభాగం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. చేనేతపై విధించిన జీఎస్టీని తొలగించాలన్న డిమాండ్‌తో అఖిలభారత పద్మశాలి సంఘం చేనేత విభాగం చేపట్టిన జీరో జీఎస్టీ ఉద్యమం శుక్రవారం నాటికి రెండేండ్లు పూర్తి చేసుకున్నది. ఈ సందర్భంగా జీరో జీఎస్టీ ఉద్యమ ద్వితీయ వార్షికోత్సవాన్ని నారాయణగూడలోని పద్మశాలిభవన్‌లో అఖిలభారత పద్మశాలి సంఘం చేనేత విభాగం అధ్యక్షుడు యర్రమాద వెంకన్న అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. సమావేశానికి హాజరైన పలువురు వక్తలు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన చేనేత బీమా, త్రిఫ్ట్, బతుకమ్మ చీరలు తదితర పథకాలన్నింటినీ కొనసాగించాలని విజ్ఞప్తిచేశారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్‌గాంధీని కలిసి మద్దతు కోరగా, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 5% జీఎస్టీ పన్నును పరిహారంగా చెల్లిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో జీఎస్టీ పరిహారాన్ని చెల్లించి మాట నిలుపుకోవాలని కోరారు. చేనేత రంగానికి రాబోయే బడ్జెట్‌లో రూ.1,000 కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఈ మేరకు ఏకగ్రీవ తీర్మానం చేశారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అనిల్, టెక్స్‌టైల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గూడురు ప్రవీణ్‌కుమార్, అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి, గ్రంథాలయ పరిషత్ మాజీ చైర్మన్ జెల్లా మార్కండేయులు, అఖిల భారత పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి వనం విశ్వనాథం, మహిళా విభాగం అధ్యక్షురాలు వనం దుష్యంతుల, ఇంజినీరింగ్ విభాగం అధ్యక్షుడు పుట్టా పాండురంగయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి నక్క వేణుమాధవ్, కార్యాలయ కార్యదర్శి తిలక్, యువజన నాయకులు జెల్ల నరేందర్ పాల్గొన్నారు.

102 ఐఫోన్లు స్వాధీనం

- అబిడ్స్ పోలీసుల కస్టడీకి నిందితుడు
- మరో నిందితుడి కోసం గాలింపు

అబిడ్స్, జనవరి 5: ఐఫోన్లు కొనుగోలు చేసి డబ్బులు చెల్లించకుండా మోసం చేసిన వ్యక్తిని అబిడ్స్ పోలీసులు అరెస్టు చేసి, రూ.64 లక్షల విలువైన 102 ఐఫోన్లు స్వాధీనం చేసుకున్నారని మధ్య మండలం డీసీపీ శరత్‌చంద్ర పవార్ తెలిపారు. శుక్రవారం అబిడ్స్ పీఎస్‌లో ఏసీపీ ఆకుల చంద్రశేఖర్, సీఐ నరసింహారాజు, ఎస్సై సుధాకర్‌తో కలిసి ఆయన వివరాలను వెల్లడించారు. అబిడ్స్‌లోని జగదీశ్ మార్కెట్‌లో అబ్దుల్లా విరానీ మొబైల్ షాప్ నిర్వహిస్తున్నాడు. గతేడాది నవంబర్ 29న ముంబైకి చెందిన విజయ్‌కుమార్, నీరవ్‌రాజ్ హోల్‌సెల్‌గా ఐఫోన్లు కావాలని అబ్దుల్లాను సంప్రదించారు. ఫోన్లు అందిన వెంటనే డబ్బులు అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్ చేస్తామని నమ్మించారు. వారి మాటలు నమ్మిన అబ్దుల్లా 107 ఐఫోన్లను వారు సూచించిన గుజరాత్ అడ్రస్‌కు కొరియర్ చేశాడు. ఫోన్లు రిసీవ్ చేసుకున్నా వారు డబ్బులు పంపించకపోవడంతో మోసానికి గురైనట్టు అబ్దుల్లా గుర్తించాడు. డిసెంబర్ 8న పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సీఐ నరసింహారాజు ఆధ్వర్యంలో ఎస్సై సుధాకర్ బృందం గుజరాత్‌కు వెళ్లి ఏ2 నీరవ్‌రాజ్‌ను అదుపులోకి తీసుకొని 102 ఐఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని నాంపల్లి కోర్టులో హాజరుపర్చామని, ఏ1 విజయ్‌ను త్వరలో పట్టుకుంటామని డీసీపీ వెల్లడించారు.

సంక్రాంతికి 4,484 ప్రత్యేక బస్సులు

హైదరాబాద్, జనవరి 5 (నమస్తే తెలంగాణ): సంక్రాంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం నుంచి ఈ నెల 15 వరకు 4,484 ప్రత్యేక బస్సులను నడుపనున్నట్టు టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ వెల్లడించారు. వాటిలో 626 బస్సు సర్వీస్‌లకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం ఉంటుందని తెలిపారు. ప్రత్యేక బస్సుల ఏర్పాటు, మహాలక్ష్మి పథకం అమలు, సౌకర్యాలపై హైదరాబాద్ బస్‌భవన్‌లో శుక్రవారం ఆయన సమీక్షించారు. హైదరాబాద్‌లో రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్‌రోడ్స్, ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్‌రోడ్స్, కేపీహెచ్‌బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి తదితర ప్రాంతాల నుంచి ఈ ప్రత్యేక బస్సులను నడుపుతామని వివరించారు. సంక్రాంతి పండుగకు బస్సు చార్జీల్లో ఎలాంటి పెంపు ఉండదని స్పష్టం చేశారు. పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు సదుపాయం అమలులో ఉంటుందని వివరించారు.

బ్రాండెడ్ పేరుతో నకిలీ మందులు

- కీళ్ల నొప్పుల మందు తయారీ కేంద్రం సీజ్

హైదరాబాద్, జనవరి 5 (నమస్తే తెలంగాణ): బ్రాండెడ్ పేరిట కీళ్ల నొప్పులకు నకిలీ మందులు తయారు చేస్తున్న ముఠాను శుక్రవారం అదుపులోకి తీసుకొని, రూ.50 లక్షల నిల్వలను సీజ్ చేసినట్టు డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డీసీఏ) డీజీ కమలాసన్‌రెడ్డి తెలిపారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం బొంతపల్లిలో రక్షిత్ డ్రగ్స్ పరిశ్రమలో అక్రమంగా 'డయాసెరిన్'తో ఔషధాలు తయారు చేస్తున్నట్టు గుర్తించామని చెప్పారు. కంపెనీపై దాడులు చేయగా, 9 డ్రమ్ములో డయాసెరిన్‌ను నింపి అపరిశుభ్రంగా 'సీడీఈ-1' పేరుతో మందులు తయారు చేస్తున్నట్టు తేలిందని, అధికారులు 236 కిలోల డయాసెరిన్‌ను సీజ్ చేశారని వివరించారు. అసిస్టెంట్ డైరెక్టర్ పీ రాము, డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్లు శ్రీకాంగ్, అన్వేష్, సీహెచ్ కార్తిక్ శివ చైతన్య, ఏఎన్ క్రాంతికుమార్ పాల్గొన్నట్టు డీజీ తెలిపారు.

'మేడిగడ్డ' పునాదుల పరిశీలన ప్రారంభం

జయశంకర్ భూపాలపల్లి, జనవరి 5 (నమస్తే తెలంగాణ): కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం బరాజ్‌లలో పునాదుల పరిశీలన పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. నిర్మాణ సంస్థలు బరాజ్‌ల ఇన్వెస్టిగేషన్ బాధ్యతలను డైనోసార్, పార్సన్ కంపెనీలకు అప్పగించగా.. సదరు కంపెనీలు ఇన్వెస్టిగేషన్ పనులను ప్రారంభించాయి. డైనోసార్ కంపెనీ ప్రతినిధులు ఎల్అండ్టీ రెసిస్టెంట్ టెస్ట్ (ఈఆర్‌టీ)ను నిర్వహించి పిల్లర్ కుంగుబాటుకు గల కారణాలను అన్వేషిస్తున్నట్టు సమాచారం. విచారణ పూర్తయితే 19, 20, 21 పిల్లర్ల వద్ద కాఫర్ డ్యాం పనులను వేగవంతం చేసేందుకు నిర్మాణ సంస్థ సిద్ధమవుతున్నది. విచారణ నివేదిక ఆధారంగా మూడు పిల్లర్లను డైమండ్ కటింగ్ ద్వారా తొలిగించి మళ్లీ నిర్మాణ పనులు చేపట్టే అవకాశాలున్నాయి. అన్నారం బరాజ్‌లోని 28, 38 ఔట్‌లెట్‌ల వద్ద ఏర్పడిన చిన్న చిన్న సీపేజ్‌లకు ట్రీట్‌మెంట్ చేయడానికి ఆప్కాన్ సంస్థ సిద్ధమైంది. పాలీ యూరిత్రిన్ కెమికల్‌ను సీపేజ్‌లలో గ్రౌటింగ్ చేయనున్నారు. ఆప్కాన్ కంపెనీ.. అన్నారం బరాజ్ ఇన్వెస్టిగేషన్ బాధ్యతలను పార్సన్ కంపెనీకి అప్పగించింది.

దక్షిణ మధ్య రైల్వే

ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

ఇ-టెండరు ప్రకటన నెం. 01-2024 తేది: 04-01-2024

భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తూ డిప్యూటీ చీఫ్ ఇంజినీర్/గతి శక్తి యూనిట్/గుంతకల్ వారు దిగువ పని కొరకు ఇ-టెండరు కోరుతున్నారు. **ముగింపు తేది మరియు సమయం: 30-01-2024న 11:00 గం. వరకు.**

1. టెండరు నెం.: GTL-GSU-ROB-123A-44, **పని వివరణ:** గుంతకల్ డివిజన్: రేణిగుంట-గుత్తి సెక్షన్: కడప-కృష్ణాపురం స్టేషన్ల మధ్య కి.మీ. 263/3-4 వద్ద కాపలాగల LC 123-A స్థానంలో రెండు లేన్ల రోడ్ ఓవర్ బ్రిడ్జ్ యొక్క ప్రతిపాదిత నిర్మాణం (రెండు ప్యాకేట్ల విధానం). **ప్రకటిత విలువ:** రూ. 34,29,71,939.36 పై., **బయానా:** రూ. 18,64,900.00.

2. టెండరు నెం.: GTL-GSU-ROB-125-45, **పని వివరణ:** గుంతకల్ డివిజన్: రేణిగుంట-గుత్తి సెక్షన్: కృష్ణాపురం-గంగాయపల్లి స్టేషన్ల మధ్య కి.మీ. 272/8-9 వద్ద కాపలాగల LC 125 స్థానంలో రెండు లేన్ల రోడ్ ఓవర్ బ్రిడ్జ్ యొక్క ప్రతిపాదిత నిర్మాణం (రెండు ప్యాకెట్ల విధానం). **ప్రకటిత విలువ:** రూ. 34,85,77,380.65 పై., **బయానా:** రూ. 1892900.00.

3. టెండరు నెం.: GTL-GSU-ROB-154-46, **పని వివరణ:** గుంతకల్ డివిజన్: రేణిగుంట-గుత్తి సెక్షన్: కొండాపురం-రేగడిపల్లి స్టేషన్ల మధ్య కి.మీ. 345/4-5 వద్ద కాపలాగల LC 154 స్థానంలో రెండు లేన్ల రోడ్ ఓవర్ బ్రిడ్జ్ యొక్క ప్రతిపాదిత నిర్మాణం (రెండు ప్యాకెట్ల విధానం). **ప్రకటిత విలువ:** రూ. 34,51,44,473.84 పై., **బయానా:** రూ. 1875700.00.

4. టెండరు నెం.: GTL-GSU-ROB-192-47, **పని వివరణ:** గుంతకల్ డివిజన్: గుత్తి-వాడి సెక్షన్: ఆస్పరి-నగరూరు మధ్య కి.మీ. 475/9-0 వద్ద కాపలాగల LC 192 స్థానంలో రెండు లేన్ల రోడ్ ఓవర్ బ్రిడ్జ్ యొక్క ప్రతిపాదిత నిర్మాణం (రెండు ప్యాకెట్ల విధానం). **ప్రకటిత విలువ:** రూ. 40,84,26,597.54 పై., **బయానా:** రూ. 2192100.00.

బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కొరకు **http://ireps.gov.in**కు లాగిన్ అవ్వండి. ఏదైనా సవరణ ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది.

డిప్యూటీ చీఫ్ ఇంజినీర్, గతి శక్తి యూనిట్/గుంతకల్

ఓపెన్ ఇ-టెండరు ప్రకటన నం. B/E.EGS/16/2023-24 Dt. 04.01.2024

దిగువ పనుల కొరకు దిగువ తెలిపిన తేదీన 15.00 గంటల వరకు భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారు ఇ-టెండరు కోరుతున్నారు.

1. **టెండరు నం. B/E.29/I/EGS/48/23-24,** తేది: 04-01-2024, **పని పేరు:** విజయవాడ డివిజన్-కాకినాడ కొత్త గూడ్స్ కాంప్లెక్స్ (KNGK) వద్ద అన్‌లోడింగ్ ఏరియా మరియు గూడ్స్ షెడ్ వద్ద అప్రోచ్ రోడ్‌కు అభివృద్ధి-ఎలక్ట్రికల్ అరేంజ్‌మెంట్లు యొక్క బ్యాలన్స్ పనులు. **పూర్తిచేయు కాలం:** 5 నెలలు, **టెండరు విలువ:** రూ.26,65,881/-, **బయానా/ బిడ్ సెక్యూరిటీ:** రూ. 53,300/-, **టెండరు డాక్యుమెంట్ ధర:** లేదు, **ముగింపు తేది:** 29-01-2024.

2. **టెండరు నం. B/E.29/I/EGS/49/23-24,** తేది: 04-01-2024, **పని పేరు:** BZA డివిజన్-డివిజన్‌లో ప్రస్తుతమున్న ట్రైన్ టైమ్ టేబుల్ బోర్డులపై ఫ్లెక్సీ షీట్స్ కు మరమ్మతులు మరియు రిప్లేస్‌మెంట్. **పూర్తిచేయు కాలం:** 2 నెలలు, **టెండరు విలువ:** రూ. 7,56,886/-, **బయానా/ బిడ్ సెక్యూరిటీ:** రూ. 15,100/-, **టెండరు డాక్యుమెంట్ ధర:** లేదు, **ముగింపు తేది:** 29-01-2024.

1) కాగోరు టెండరుదారులు ఏదేని టెండరు కొరకు ఏవేని మార్పులు/సవరణలను గమనించుటకు టెండరు ముగింపు తేదీకి ముందు వెబ్‌సైట్: **www.ireps.gov.in** దర్శించవల్సిందిగా సూచించబడుతున్నారు.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఎలక్ట్రికల్), విజయవాడ

టెండరు ప్రకటన నం: MED-DRH/GTL-Modular OT-01-24-25, తేది: 05.01.2024

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్/గుంతకల్ వారు ఇ-టెండర్లు కోరుతున్నారు.

1. టెండరు నం: MED-DRH/GTL-Modular OT-01-24-25, తేది: 05.01.2024. **పని పేరు:** కాంట్రాక్చువల్ పని - గుంతకల్, ఆపరేషన్ థియేటర్ డివిజనల్ రైల్వే హాస్పిటల్ గ్రౌండ్ ఫ్లోర్ వద్ద ప్రస్తుతమున్న ఆపరేషన్ థియేటర్‌ను మాడ్యులార్ మరియు కారిడార్‌తో లామినార్ టైపుకు మార్పు చేయుట - ఒక అడ్వాన్స్‌డ్ మాడ్యులార్ ఆపరేషన్ థియేటర్, ఒక లామినార్ ఆపరేషన్ థియేటర్ రూపకల్పన, మెటీరియల్ సరఫరా, స్థాపన/ అసెంబ్లింగ్ మరియు నెలకొల్పుట (అన్ని సివిల్ పనులు మరియు ఎలక్ట్రికల్ పనులు, మెడికల్ గ్యాస్ సరఫరా పనులు కలుపుకుని), **వ్యవధి:** 60 రోజులు, **పని అంచనా విలువ:** రూ. 49,95,567.00, **టెండరు ఫారం ధర:** రూ. లేదు. **బయానా:** రూ.1,00,000.00

ముగింపు తేది మరియు సమయం: 31.01.2024న 14.00 గం.

టెండరు బిడ్డింగ్ మరియు ఇతర వివరాల కొరకు **http://www.ireps.gov.in** కు లాగిన్ కాగలరు. టెండరుకు ఏదేని సవరణ జారీ చేసినట్లయితే, అది ఆన్‌లైన్‌లో మాత్రమే జారీచేయబడుతుంది.

టెండరుదారులకు గమనిక :

1. ఈ ఇ-టెండరులో పాల్గొనుటకు/ బిడ్డింగ్‌కు కాంట్రాక్టర్ చెల్లుబాటులో గల DSC (డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికేట్)ని కలిగి ఉండవలెను.
2. టెండరుదారు(లు) టెండరు దాఖలుకు ముందు ఆన్‌లైన్ ద్వారా మాత్రమే రైల్వే ద్వారా జారీచేయబడే ఏదేని పై టెండరుకు సంబంధించిన సవరణను గమనించవల్సిందిగా మరియు తదనుగుణంగా వ్యవహరించవల్సిందిగా కోరబడుతున్నారు.
3. టెండరు దారులు బయానా ధర & టెండరు ఫారం ధరను టెండరు డాక్యుమెంట్‌లో పేర్కొన్న ప్రకారం నెట్‌బ్యాంకింగ్ ద్వారా మాత్రమే చెల్లించాలి.

చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్/ గుంతకల్

A6028

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి

2వ వారం
Bubble Gum
శాంతి 70 - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00
ఎఎఎ - అమీర్‌పేట్ 4.40PM
పివోలి - సికింద్రాబాద్ 10.30AM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 7.50PM
జెపి - చందానగర్ 4.40,7.40PM
ఎం.జె.ఆర్ - నారపల్లి 10.55PM
గచ్చిబౌలి 7.00PM
జిపిఆర్ - కూకట్‌పల్లి 1.40PM
ఏషియన్ లక్ష్మీకళ- మూసాపేట్ 11.40,6.25
సినీప్లానెట్ - కొంపల్లి 7.50PM
2వ వారం
DEVIL
తగ్గించిన టిక్కెట్ల రేట్లతో 150 /-తో మాత్రమే
సుదర్శన్ 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
తగ్గించిన టిక్కెట్ల రేట్లతో 150/-తో మాత్రమే
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
ఎఎంబి - గచ్చిబౌలి 10.35, 1.10,4.30,7.10,10.40
అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
లక్ష్మి & ఇంద్రనాగేంద్ర - కర్నన్‌ఘాట్ 11.15,2.30,6.159.30PM
మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట్ 11.15,2.30,6.15,9.45
ఏషియన్ లక్ష్మీకళ- మూసాపేట్ 11.30,2.50,6.30,9.45
తగ్గించిన టిక్కెట్ల రేట్లతో 175/- 250/-తో మాత్రమే
ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.50,2.30,5.35,8.15,11.15
మంత్రామాల్ - అత్తాపూర్ 10.20,1.15,4.30,10.55
ఎఎఎ - అమీర్‌పేట్ 10.40,1.05,4.05,7.50,10.45
పివిఆర్ కె - బంజారాహిల్స్ 12.50,7.35,10.45PM
సుధ - శాలిబండ 3.55,11.00PM
ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.55,1.35,4.45,7.34,10.35
పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.50,7.00,10.10PM
ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.50,7.30,10.30PM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 11.00,1.40,4.35,7.30,10.25
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.15,6.30,10.30PM
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 12.25,3.30,6.35,9.40
ఎం.జె.ఆర్ - నారపల్లి 11.00,1.40,4.35,7.30,10.30
పివిఆర్ ఫోరంమాల్ - కూకట్‌పల్లి 11.25,1.05,7.40,10.50
ఎం.పి.మాల్ - కాచిగూడ 12.30,10.20PM
జిపిఆర్ - కూకట్‌పల్లి 10.45,1.45,4.45,7.45,10.45
పివిఆర్ రగలేరియా - పంజాగుట్ట 1.20,7.00,10.10PM
పత్వవెక్లిప్ - కవాడిగూడ 12.45,3.50,7.00,10.00
ఏషియన్‌రాధిక - కాప్రా 10.40,1.35,4.20,7.35,10.20
పివిఆర్ పివిఆర్ - ఎర్రమంజిల్ 12.30,7.40,10.50PM
అశోక ఎ/సి - వై.జంక్షన్ 12.30,3.40,6.45,9.50
సినీప్లానెట్ - కొంపల్లి 10.55,1.30,4.25,7.30,10.25
పివిఆర్ పివిఆర్ - మూసారంబాగ్ 4.15,7.40,10.50PM
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 12.30,3.45,10.40PM
విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 2.10,7.45,10.35PM
పివిఆర్ ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 11.10,1.10,7.40PM
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 1.00,4.00,10.50PM
టివోలి - సికింద్రాబాద్ 10.30,1.50,4.50,7.50,10.45
పివిఆర్ ఐకాన్ - హైటెక్ సిటీ 12.25,7.00,10.10PM
మీరజ్ సినిమాస్ - చందానగర్ 1.00,4.00,10.50PM
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
పివిఆర్ ATRIUM మాల్ -గచ్చిబౌలి 1.05,7.30PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.20,4.20,7.40PM
షా కాంప్లెక్స్ - చింతల్ 11.15,2.30,6.15,9.30
పివిఆర్ ఎస్2 ఎ/సి - మల్లాపూర్ 11.50,7.00,10.10PM
లక్ష్మీనరసింహా - మియాపూర్ 1.20,7.50,10.40PM
ప్లాటినమ్ - గచ్చిబౌలి 10.30,1.30,4.30,7.30,10.30
మంజీర మాల్ - కూకట్‌పల్లి 10.20,4.15,11.00PM
ఎఎంఆర్ - మౌలాలి 10.30,1.30,4.30,7.30,11.30
జెపి ఎ/సి - చందానగర్ 10.50,1.40,4.35,7.30,10.35
CCPL - మల్కాజ్‌గిరి 10.00,1.00,7.50PM
ప్లాటినమ్ - అమీర్‌పేట్ 10.00,1.30,4.30,7.30,10.30
డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 10.00,4.30,11.10PM
తగ్గించిన టిక్కెట్ల రేట్లతో 150/-తో మాత్రమే
వెంకటరమణ/పద్మావతి - కాచిగూడ 11.30,6.15PM
సూపర్ 70 - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
తాన్కూరి 70 - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15
లక్ష్మి 70 - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
VLS శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
ఏషియన్ జ్యోతి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
అంజలి 70 - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15
వెంకటసాయి ఎ/సి- కీసర 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ 35 - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.15
విజేత 70 - బోరబండ 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ ఎ/సి- తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
శ్రీలక్ష్మీకళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
మెట్రో ఎ/సి - బహదూర్‌పుర 11.302.30,6.30,9.30
మహేశ్వరి ఎ/సి- మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజ - సూరారం 11.00,2.00,6.00,9.00
ఏషియన్ ముకుంద్ -మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
సంధ్య 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 2.00,9.00PM
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
విమల్ 70 - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
ప్రసాద్ - ఎన్‌టీఆర్‌గార్డెన్స్ 11.00,11.05
పివిఆర్ పివోలి ఎ/సి- సికింద్రాబాద్ 10.00,4.10,10.50
మంజీర - కూకట్‌పల్లి 3.40PM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 1.10PM
మూసాపేట్ 6.15PM
జెపి - చందానగర్ 1.20PM
మమత 70 - కరీంనగర్, శాంతి 70 - కామారెడ్డి, ఎపిడి తిరుమల 70 - మహబూబ్‌నగర్, శ్రీనివాస 70 - వనపర్తి
హిందీ వెర్షన్
యాకుత్ మహల్ - యాకుత్‌పురా 11.30,3.00,6.30,9.45
ప్రియా 70 ఎ/సి - మల్లేపల్లి 11.00,2.30,6.00,9.30
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.00,11.05PM
ఐనాక్స్ - బంజారాహిల్స్ 6.00PM
పివిఆర్ ఆర్.కె - బంజారాహిల్స్ 11.00PM
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 1.55PM
పివిఆర్ సెంట్రల్ ఎ/సి - పంజాగుట్ట 10.50PM
ఎం.పి. ఎ/సి - కాచిగూడ 6.20PM
పివిఆర్ ఇన్‌ఆర్బిట్ ఎ/సి - మాదాపూర్ 10.15PM
పత్వవెక్లిప్ మాల్ - కవాడిగూడ 5.40PM
పివిఆర్ ఫోరంమాల్ - కూకట్‌పల్లి 3.40PM
అశోక మాల్ - వై.జంక్షన్ 6.50PM
పివిఆర్ రగలేరియా - పంజాగుట్ట 4.30PM
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 10.20PM
పివిఆర్ పివిఆర్ ఎ/సి - ఎర్రమంజిల్ 10.15PM
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 10.20PM
పివిఆర్ పివిఆర్ ఎ/సి - మూసారంబాగ్ 10.50PM
మీరజ్ సినిమాస్ - చందానగర్ 10.